GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా
T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : ఆదివారం- నవంబర్ 26-2023 పేజీలు : 3



## తేజస్ యుద్ధ విమానంలో మోడీ విహారం

**టీ మీడియా, నవంబర్ 25, బెంగుళూరు :**
ప్రధాని మోడీ స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన తేజస్ యుద్ధ విమానంలో విహరించారు. బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)ను ఈరోజు ప్రధాని సందర్శించారు. అక్కడ కొనసాగుతున్న కార్యకలాపాలను, తయారీ యూనిట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ట్విన్ సీటర్ తేజస్ లో ప్రయాణించారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఆయన ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ఈ సందర్భంగా మోదీ స్పందిస్తూ.. తేజస్ ప్రయాణాన్ని విజయవంతంగా ముగించానని చెప్పారు. ఇదొక గొప్ప అనుభవమని అన్నారు. మన స్వదేశీ సామర్థ్యంపై తన నమ్మకం మరింత పెరిగిందని చెప్పారు. మన శక్తి సామర్థ్యాల పట్ల గర్వంగా ఉందని, ప్రపంచంలో మనం ఎవరికీ తక్కువ కాదనే విషయాన్ని గర్వంగా చెప్పగలనని తెలిపారు.

## అభ్యర్థుల గుణగణాలు చూసి ఓటు వేయండి

- ఓటర్లకు ఈసీ వికాస్ రాజ్ పిలుపు




**టీ మీడియా, నవంబర్ 25, హైదరాబాద్ :**
ప్రలోభాలకు లొంగకుండా ప్రజలు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తుండటంతో ప్రజలలో ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు శనివారం గచ్చిబౌలిలో 'లెట్స్ ఓట్స్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఈవో వికాస్ రాజ్, డీజీపీ అంజనీ కుమార్, మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కులం, మతం, జాతి, ప్రాంతం లాంటి ప్రలోభాలకు లొంగకుంటా అభ్యర్థుల గుణగణాలను పరిశీలించి ఓటు వేస్తే ప్రజాస్వామ్య ప్రక్షాళన జరుగుతుందని ఈ సందర్భంగా అధికారులు అన్నారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ అజెండా ఒక్కటే

- వ్యక్తిగత అభివృద్ధి కోసం కృషి చేస్తారు
- ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్



**టీ మీడియా, నవంబర్ 25, వేములవాడ :**
బీఆర్ఎస్, కాంగ్రెస్ అజెండా ఒక్కటేనని.. వ్యక్తిగత అభివృద్ధి కోసం కృషి చేస్తారని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. సిర్పూర్ బహిరంగ సభ అనంతరం.. వేములవాడలో బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన సకల జనుల విజయ సంకల్ప సభలో యోగి ఆదిత్యనాథ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై

మిగతా 2 లో

## కేసీఆర్ పాలనలో ప్రజలకు మిగిలింది కష్టాలు, కన్నీళ్లే

- వైఎస్ షర్మిల



**టీ మీడియా, నవంబర్ 25, హైదరాబాద్:**
కేసీఆర్ అంతటి అహంకార ముఖ్యమంత్రి చరిత్రలో ఎవ్వరూ లేరని వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శనివారం ఆమె ట్విటర్ వేదికగా కేటీఆర్, కేసీఆర్‌లపై ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేస్తూ.. 'సీఎంను ప్రజలు కలవాల్సిన అవసరం ఏముందంటున్న కేటీఆర్ .. అసలు మీకు జనం ఓటు వేయాల్సిన అవసరం ఏముంది? ఓట్లేసి గెలిపిస్తే ప్రజలకు సేవ చేయడానికా లేక గడీల్లో భోగాలు అనుభవించడానికా? నాడు మహానేత వైయస్ఆర్ రచ్చ బండలో ప్రజల ప్రతి సమస్యను తెలుసుకొని

మిగతా 2 లో

# తెలంగాణ గడ్డ.. పీవీ అడ్డా!

**టీ మీడియా, నవంబర్ 25, హైదరాబాద్:**
తెలంగాణ ఠీవి%ోా%.పీవీ, మా వాడంటే మా వాడంటున్నాయి రాజకీయ పార్టీలు. బ్రాండ్ పీవీని ఓన్ చేసుకునేందుకు అన్ని పార్టీలు పోటీ పడుతున్నాయి. పీవీ ఎప్పటికీ తమవాడే అంటోంది కాంగ్రెస్. మరి అలాంటప్పుడు ఆయనను అవమానించినందుకు సారీ చెప్పండి అంటున్నాయి బీఆర్ఎస్, బీజేపీ. పీవీ పేరుతో తెలంగాణ ఎన్నికల పోరు మరింత వేడెక్కింది.తెలంగాణ గడ్డ మీద రాజకీయం%ోా%ఇప్పుడు తెలుగు బిడ్డ చుట్టూ తిరుగుతోంది. తెలంగాణ దంగల్లో అన్ని పార్టీలు%ోా%పీవీ నామ జపం చేస్తున్నాయి. మాజీ ప్రధాని, దివంగత పీవీ నరసింహారావు మా వాడంటే మా వాడంటున్నాయి%ోా%అన్ని రాజకీయ పార్టీలు. తెలంగాణ ఎన్నికల పోరులో ఇప్పుడు పీవీ పేరు మరింత వేడి రగులుస్తోంది. కాంగ్రెస్ ఆయనను ఓన్ చేసుకునే ప్రయత్నాలు చేయడంతో బీఆర్ఎస్, బీజేపీల నుంచి కౌంటర్లు గట్టిగా పడుతున్నాయి.తెలంగాణ గడ్డ.. పీవీ అడ్డా! ఇప్పుడు అదే తెలుగు బిడ్డను ఓన్ చేసుకునేందుకు అన్ని పార్టీలు తహతహలాడుతున్నాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా, పీవీ అంటే తమకెంతో గౌరవం అన్నారు కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ. తాము ఆయనను ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటామన్నారు ప్రియాంక. ఇందిరాగాంధీతో కలిసి రాజకీయ ప్రయాణం

## కాంగ్రెస్‌పై భగ్గుమన్న బీఆర్ఎస్, బీజేపీ



చేశారు పీవీ నరసింహారావు. నాకు కూడా ఆయన బాగా తెలుసు. పీవీజీ..మాకు ఎంతో మద్దతు ఇచ్చారు. నేను ఆయనను ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటాను అన్నారు ప్రియాంక.ప్రియాంక మాటలతో తెలంగాణ దంగల్లో వేడి రగిలింది. పీవీ పేరు ఎత్తే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు తెలంగాణ మంత్రి కేటీఆర్. అంత గొప్ప నాయకుడ్ని బతికున్నప్పుడు, చనిపోయాక కూడా ఘోరంగా అవమానించిన పార్టీ కాంగ్రెస్ అంటూ ఆరోపించారు కేటీఆర్. పీవీని అవమానించినందుకు తెలంగాణ ప్రజలకు%ోా% రాహుల్, ప్రియాంక, కాంగ్రెస్, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఆయన.ఇక పీవీ నరసింహారావు అంటే అంత గౌరవం ఉన్నప్పుడు%ోా%ఆయనను ఎందుకు అవమానించారంటూ కాంగ్రెస్‌ను ప్రశ్నించారు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా. ఉమ్మడి ఏపీలో అప్పటి కాంగ్రెస్ సీఎం అంజయ్యకు జరిగిన అవమానాన్ని ఇప్పటికీ తెలంగాణ ప్రజలు మర్చిపోలేదు. అలాగే పీవీ నరసింహారావుకు కాంగ్రెస్ అధిష్టానం చేసిన అవమానాన్ని తెలంగాణ ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేకపోతున్నారు అమిత్ షా.ఇక పీవీ కూతురు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సురభి వాణీదేవి కూడా కాంగ్రెస్ అధిష్టానంపై విమర్శలతో విరుచుకుపడ్డారు. పీవీ మరణించిన తర్వాత కూడా ఆయన పట్ల కాంగ్రెస్ ప్రవర్తించిన తీరు సరి కాదన్నారు వాణీదేవి. పీవీని గుర్తించలేని కాంగ్రెస్%ోా%తెలంగాణకు న్యాయం చేయగలదా అంటూ ప్రశ్నించారు ఆమె.పీవీ చుట్టూ తిరుగుతున్న ఎన్నికల రాజకీయం..తెలంగాణ దంగల్‌ను మరింత వేడెక్కిస్తోంది.




## గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు, పట్టణాలలో పబ్ లు, వైన్ షాపులు ఇదే కెసిఆర్ ఘనత

- కాంగ్రెస్ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ

**టీ మీడియా, నవంబర్ 25, ఖమ్మం బ్యూరో :**
రైతులు, మహిళలు, యువకులు శ్రమించి సాధించిన తెలంగాణాను పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ భ్రష్టు పట్టించింది. ప్రజల కలను నిర్వీర్యం చేసింది, ప్రజల చేతిలో తెలంగాణాను గుంజుకుంది అని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు, యువతకు ఉపాధి లేదు. మహిళలకు రక్షణ లేదు, ఇలాంటి బీఆర్ఎస్ ప్రభుత్వం అవసరమా? అందుకే కాంగ్రెస్ రావాలి, మార్పు రావాలి అని ప్రియాంక నినదించారు. ఖమ్మంలో శనివారం ప్రియాంక గాంధీ రోడ్షో నిర్వహించారు. ఈ రోడ్ షోకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతుల రుణాలు మాఫీ చేసే ప్రభుత్వం కావాలి, ఉద్యోగాలు ఇచ్చే ప్రభుత్వం కావాలి, మహిళలకు రక్షణ కల్పించే ప్రభుత్వం కావాలి, అందరికీ ఇళ్లు కట్టించే ప్రభుత్వం కావాలని, వాటిని కాంగ్రెస్ మాత్రమే సాధించగలదని ప్రియాంకా గాంధీ వివరించారు. కాంగ్రెస్ పాలనలోని రాష్ట్రాల్లో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని, రాజస్థాన్లో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశామని, కర్ణాటకలోనూ ఉద్యోగాల భర్తీకి కృషి జరుగుతోందన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, జాబ్ కేలండర్ విడుదల చేస్తామని, ఎన్ని ఉద్యోగలను భర్తీ చేస్తున్నాం, దరఖాస్తుల ఆఖరి తేదీ, పరీక్ష తేదీ, ఫలితాల తేదీ ముందుగానే వెల్లడి చేస్తామని ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో రైతుల కష్టాలు అన్నీ ఇన్నీ కావని, అప్పులు పేరుకు పోయాయని, తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, భూమి లేని రైతులకు ఏటా రూ.12,000 ఇస్తామని ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు. ఇక రైతుల భూములను తెలంగాణ ప్రభుత్వం కొల్లగొడుతోందని, భూ మాఫియా



## మా మద్దతు కాంగ్రెస్ పార్టీకే..

- మూడు రాష్ట్రాల్లో ఆపార్టీ అధికారంలోకి వస్తుంది

**టీ మీడియా, నవంబర్ 25,హైదరాబాద్ :**
బీజేపీ ఓటమికోసం సీపీఎం కృషిచేస్తోందని సీతారాం ఏచూరి తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న నాలుగు రాష్ట్రాల్లో ఇదే వైఖరి అవలంభిస్తున్నామని చెప్పారు. తెలంగాణతో పాటు మిగిలిన రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయనే విషయంపై సీపీఎం అగ్రనేత సీతారాం ఏచూరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సీపీఎం అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ శనివారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో సీపీఎం పోటీ చేస్తున్న స్థానాల్లో కాకుండా మిగిలిన నియోజకవర్గాల్లో మా మద్దతు కాంగ్రెస్ పార్టీ ఉంటుందని చెప్పారు. బీజేపీని ఓడించాలంటే కాంగ్రెస్ కు ఓటు వేయాలని, ఇందులో భాగంగానే సీపీఎం అభ్యర్థులు పోటీలోలేని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకే మా మద్దతు ఉంటుందని అన్నారు. బీజేపీకి మేం యాంటీ టీమ్ గా ఉంటామని అన్నారు.

**పొత్తులు విషయంపై కాంగ్రెస్ నే అడగాలి..**
బీజేపీ ఓటమికోసం సీపీఎం కృషిచేస్తోందని సీతారాం ఏచూరి తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న నాలుగు రాష్ట్రాల్లో ఇదే వైఖరి అవలంభిస్తున్నామని చెప్పారు. సీపీఐ కొన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీతో కలిసి పోటీ చేస్తుంది. సీపీఎంకు కాంగ్రెస్ తో పొత్తు కుదరల్లేదని అన్నారు. తెలంగాణలో పొత్తులు ఎందుకు కుదరలేదనే విషయాన్ని కాంగ్రెస్ వారినే అడగాలని సీతారాం ఏచూరి అన్నారు. దేశం మొత్తం మేం కాంగ్రెస్ తోనే వెళుతున్నాం. తెలంగాణలో కుదరలేదని తెలిపారు. ఇండియా ప్లాట్ ఫాం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంటుంది. కేరళ రాష్ట్రంలో పొత్తు ఉండదు. మిగతా రాష్ట్రాల్లో స్థానిక పార్టీలు ఆలోచన చేయాల్సి ఉంటుందని అన్నారు.

**కాంగ్రెస్ గెలిచే రాష్ట్రాలివే..**
దేశవ్యాప్తంగా జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని

మిగతా 2 లో

## సాగునీటి ప్రాజెక్టులు కెసిఆర్‌కు ఏటీఎంలు

- ప్రధాని మోడీ

**టీ మీడియా, నవంబర్ 25, కామారెడ్డి :**
బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో అల్లాడిపోయిన తెలంగాణ ప్రజలు.. బీఆర్ఎస్ నుంచి విముక్తిని కోరుతున్నాయని, అదే విధంగా ఏడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన పాలన తీరు నుంచి విముక్తి కోరుతున్నారని, గడచిన తొమ్మిదేళ్లల్లో కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం చేసిందని, అందుకే ప్రజలు ప్రతిఘటిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రంగా విమర్శించారు. కామారెడ్డిలో బీజేపీ విజయ సంకల్పయాత్ర సభలో ఆయన తెలంగాణ ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. నా కుటుంబ సభ్యులారా? అని ఆయన సంబోధించగానే సభికుల్లో కేరింతలు మార్మోగాయి. రామమందిరం నిర్మాణం పూర్తి కావచ్చిందనగానే సభికులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆశలు అలలుగా, తరంగాలుగా ఉప్పెనలా పొంగుతున్నాయని, కేసీఆర్ చేసిన అన్యాయాన్ని ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రజలు సర్వసన్నద్ధమయ్యారని, బీఆర్ఎస్ నుంచి విముక్తి కోసం పెద్ద ఆశలు పెట్టుకున్నారని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ప్రస్తుతం తెలంగాణాలో బీజేపీ గాలి వీస్తోందని, రైతులు, మహిళలు, యువకులు, మహిళలు, బడుగు



బలహీన వర్గాలు, దళితుల ఆశలను నెరవేర్చేందుకు సకల జనుల వికాస తెలంగాణ కోసం బీజేపీ కృషి చేస్తోందన్నారు. బీఆర్ఎస్ అధినేత ఎన్నో హామీలు ఇచ్చారని, కానీ ఒక్కటీ నెరవేర్చలేదని, కానీ బీజేపీ ఏమి చెప్తుందో.. అదే చేస్తుంది, 370 ఆర్టికల్ , మహిళలకు 33 శాతం రిజ్వరేషన్, సైనికులకు ఒన్ మేన్ ఒన్ పెన్షన్, రైతులకు ఒకటిన్నర రెట్ల కనీస మద్దతు ధర చెల్లిస్తామని హామీ ఇచ్చాం, నెరవేర్చాం, అలాగే తెలంగాణ ప్రజలకు ఆదివాసీ కేంద్ర విశ్వవిద్యాలయం, పసుపు బోర్డు ఏర్పాటు హామీ ఇచ్చాం ..నెరవేర్చాం అని ప్రధాని నరేంద్ర మోడీ వివరించారు. ఒక కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్నాయని, ఈ టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే దళితులను సీఎంగా చేస్తామని హామీ ఇచ్చి.. ఎన్నికల తరువాత సీఎం కుర్చీని కేసీఆర్ కబ్జా చేశారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. బీజేపీ బీసీలకు ప్రాధాన్యం ఇస్తోందని, కేంద్ర మంత్రులుగా, కడకు ప్రధానిగా బీసీనే ఎంచుకుందని, తెలంగాణ సీఎం పదవిని బీసీలకే ఇస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఇక తెలంగాణాలో మాదిగలకు తీరని అన్యాయం జరిగిందని, ఈ అన్యాయాన్ని అడ్డుకుంటామని, ఇప్పటికే మాదిగల సమస్య పరిష్కారానికి ఓ కమిటీ వేశామని, సుప్రీం కోర్టులోనూ తగిన చర్యలు తీసుకొంటున్నామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇక రైతులకు కేసీఆర్ దగా చేస్తున్నారని, తనకు డబ్బులు అవసరమైనప్పుబు సాగునీటి ప్రాజెక్టులను తెరమీదకు తీసుకు వచ్చి లక్షల కోట్లు దోచుకొంటున్నారని నరేంద్ర మోదీ ఆరోపించారు. సాగునీటి ప్రాజెక్టుల్ని ఏటీఎంలుగా వాడుకుని తమ కుటుంబ సభ్యుల జేబుల్లోకి వేస్తున్నారని నరేంద్ర మోదీ ఆరోపించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు వెనకాడటం లేదని, రైతులకు ప్రధాని యోజనాలో తెలంగాణా రాష్ట్రంలోని 40 లక్షల మందికి డబ్బులు వేస్తున్నామని, కామారెడ్డిలో లక్షన్నరమంది రైతులకు రూ.400 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ను సాగనంపటానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.

## బిజెపి-బిఆర్ఎస్ రెండు ఒక్కటే.. వాటికి ఎంఐఎం తోక పార్టీ

- కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ

**టీ మీడియా, నవంబర్ 25, ఆదిలాబాద్ :**
బీఆర్ఎస్, బీజేపీ ఈ రెండు పార్టీలూ ఒక్కటే, కేంద్రంలో ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ ఉండాలనేది కేసీఆర్ కోరిక, తెలంగాణా సీఎంగా కేసీఆర్ ఉండాలనేది నరేంద్ర మోడీ కోరిక, ఇదే రెండు పార్టీల ఏకైక కోరిక, మూడో మిత్రపార్టీ ఎంఐఎం. కాంగ్రెస్ ఎక్కడ పోటీ చేస్తే అక్కడ బీజేపీ డబ్బులతో తమ పార్టీ అభ్యర్థులతో ఓట్లు చీల్చటం ఎంఐఎం డ్యూటీ అని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ఈ మూడు పార్టీలపై విరుచుకుపడ్డారు. ఆదిలాబాద్లో కాంగ్రెస్ పార్టీ విజయభేరీ సభలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై మండి పడ్డారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కేరింతల నడుమ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ నన్ను తట్టుకోలేక పోతున్నారు. తీవ్ర ఆందోళనలో ఉన్నారు. నాపై 24 కేసులు పెట్టారు. బంగళా గుంజుకున్నారు. అయినా నేను భయపడలేదు. రాజీ పడలేదు. ఈ పోరాటం ఆగదు, మోదీ ఆలోచనలో మార్పు వచ్చేవరకూ పోరాడుతూనే ఉంటాను. నా ఇల్లు లాక్కుంటే ఏమైంది. దేశం నలుమూలల కోట్ల కొద్దీ ఇళ్లు ఉన్నాయి, పేదల గుండెల్లో ఇల్లు



కట్టుకున్నా అందుకే మోదీ పట్ల అదరను, బెదరను అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఇక తెలంగాణాలో కేసీఆర్కు సీఎం పదవి పోతే ఇల్లు ఉండదు. లక్షల కోట్లు దోచుకున్నాడు, ఈ విషయం నరేంద్ర మోదీకి తెలుసు. రిమోట్ కంట్రోల్ మోదీ చేతిలో ఉంది. సీబీఐ, ఈడీ ఉన్నాయి. కేసీఆర్ కుంభకోణాలపై నరేంద్ర మోదీ బటన్ నొక్కితే కేసీఆర్ కూలటం ఖాయం. కానీ మోదీ వేలు నొక్కడు, వేలు చూపిస్తాడు. అని రాహుల్ గాంధీ బీజేపీ, బీఆర్ఎస్పై విరుచుకుపడ్డారు. చాతి విరుచుకుని తిరుగుతున్న నరేంద్ర మోదీ గాలి తీసేశాం. తెలంగాణాలో కారు నాలుగు చక్రాల గాలిని తీసేశాం. ఇక్కడ ఏం జరిగింది బీజేపీని నరేంద్ర మోదీ కోపగించుకున్నాడు. ఇక కేసీఆర్, మోదీకి మూడో మిత్ర పార్టీ ఎంఐఎం. బీజేపీ పైసలతో ఈ పార్టీ ఎక్కడ పడితే అక్కడ కాంగ్రెస్ ఓట్లు చీల్చటం అలవాటు. అస్సాంలో కాంగ్రెస్ పార్టీని ఓడించటానికి, కాంగ్రెస్ ఓట్లు చీల్చటానికి కాంగ్రెస్కు మద్దతు ఇచ్చే ముస్లీంలకు టిక్కెట్లు ఇచ్చారని రాహుల్ గాంధీ

మిగతా 2 లో



## అమిత్ షా కాదు.. అబద్దాల బాద్ షా : ఎమ్మెల్సీ కవిత

**టీ మీడియా, నవంబర్ 25, కోరుట్ల:**
కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన పేరు అమిత్ షా కాదని, అబద్దాల బాద్ షాగా మార్చుకోవాలని సూచించారు. కోరుట్లకు వచ్చి షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని అమిత్ షా అన్నారని, ఎయిర్ ఇండియా వంటి పెద్దపెద్ద ప్రభుత్వ రంగ సంస్థలను మూసేసిన బీజేపీ ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తదటా అని ఎద్దేవా చేశారు. అమిత్ షా ప్రకటన కనీసం నమ్మేటట్టు ఉందా అని అడిగారు. బోధన్ షుగర్ ఫ్యాకర్టీని ముంచిందే బీజేపీ మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు అని, కోర్టుల్లో కేసులు వేసి అనేక ఇబ్బందులు పెట్టారని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కోరుట్ల టౌన్‌లో నిర్వహించిన రోడ్ షోలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌తో కలిసి కవిత ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఢిల్లీ నుంచి ప్రధాని మోడీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ వంటి వాళ్లు బయటి వచ్చి కుటుంబ పాలన గురించి మాట్లాడుతున్నారని, తమది నలుగురితో కూడిన కుటుంబం కాదని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలతో కూడిన కుటుంబమని తేల్చిచెప్పారు. తెలంగాణ కుటుంబంలోకి వచ్చి ఆ నాయకులు వైరుధ్యాలు సృష్టించలేరని, గొడవపెట్టలేరని సూచించారు. కాంగ్రెస్ హయాంలో ఎప్పుడూ అల్లర్లు జరిగేవని, గత పదేళ్లో ఎటాంటి అల్లర్లు లేకుండా సీఎం కేసీఆర్ పరిపాలన చేశారన్నారు. మనం అభివృద్ధి వైపు ఉందామా లేదా అరాచకం వైపు ఉందామా ? అన్నది తేల్చుకోవాలని ప్రజలను కోరారు.

## బిజెపి-బిఆర్ఎస్ రెండు ఒక్కటే.. వాటికి ఎంఐఎం తోక పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ మూడు పార్టీలను తూర్పారబట్టారు. తెలంగాణాలో ఆడపడులను ఆర్థికంగా బలోపేతం చేయటానికి నెలకు రూ.2500లు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని, 1200 గ్యాస్ బండను రూ.500లకే అందిస్తామని, తెలంగాణ ఆడబిడ్డలు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామని, దీంతో ప్రతి మహిళలకు రూ.5000లు అందుతాయన్నారు. తెలంగాణాలో రైతుల పరిస్థితి ఏమీ బాగోలేదని, రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని, అందరికీ అన్నం పెట్టే రైతన్న ఆత్మహత్యను తట్టుకోలేక పోతున్నామని, ఏటా రూ.15వేలు ఆర్థిక సాయం చేస్తామని, కౌలు రైతులు, పేద రైతులకు రూ.12000 వేలు చెల్లిస్తామని, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

## గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు, పట్టణాలలో పబ్ లు, వైన్ షాపులు

(మొదటి పేజీ తరువాయి)

చెలరేగిపోతోందని, ఈ అక్రమాలను అడ్డుకుంటామని ప్రియాంక గాంధీ స్పష్టం చేశారు. ఇక మహిళలు ఎదుర్కొంటున్న కష్టాలు వర్ణనాతీతం అని, పిల్లల ఆరోగ్యం, కుటుంబ సమస్యలతో తల్లడిల్లిపోతున్నారని, గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు, వైన్ షాపులు పెరిగిపోయాయని, మహిళల ఆర్థిక ఇబ్బందులు తీర్చేందుకు నెలకు రూ.2,500లు మహిళల ఖాతాల్లో జమ చేస్తామని, పిల్లల చదువుకు ప్రతి విద్యార్థికి రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తామని, ప్రతి మండలంలో అంతర్జాతీయ పాఠశాలలను ప్రారంభిస్తామన్నారు. మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామన్నారు. తెలంగాణాలో మార్పు రావాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలని ప్రియాంక గాంధీ పిలుపునిచ్చారు.

## మా మద్దతు కాంగ్రెస్ పార్టీకే..

(మొదటి పేజీ తరువాయి)

సీతారాం ఏచూరి జోస్యం చెప్పారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి ఎడ్జ్ కనిపిస్తుందని, రాజస్థాన్ లో పోటాపోటీ ఉంది. కానీ, బీజేపీపై వ్యతిరేకత పెరిగిందని సీతారాం ఏచూరి అన్నారు. ఉద్యోగ కల్పన లేదు. ధరల పెరుగుదల బీజేపీ పై తీవ్ర ప్రభావం చూపిస్తుందని అన్నారు. నాలుగు రాష్ట్రాల్లో కూడా బీజేపీ ఇదే పరిస్థితి ఎదుర్కొంటుందని సీతారాం ఏచూరి అన్నారు. మోదీ ప్రభుత్వంలో ఎవ్వరికీ జవాబుదారీతనం లేదు. ఎన్నికల కమిషన్ మోదీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినా నోటీసులు ఉండవు, అదే ప్రతిపక్షాలకు మాత్రం నోటీసులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**తెలంగాణలో హంగ్ వస్తే ..**

తెలంగాణ ఎన్నికల్లో హంగ్ వస్తే బీఆర్ఎస్ నిస్సందేహంగా బీజేపీ సపోర్ట్ తీసుకుంటుందని సీతారాం ఏచూరీ అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ వైఖరి తీసుకున్నా ఆ పార్టీలకు వ్యతిరేకంగానే మేం ప్రచారం చేస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో ఓడిపోయినా అధికారం చేజిక్కించుకునే చరిత్ర వారికుంది. సీబీఐ, ఈడీని వారు వాడుకుంటున్నారని విమర్శించారు. చంద్రబాబు అరెస్టు విషయంపై సీతారాం ఏచూరి మాట్లాడుతూ.. చంద్రబాబు అరెస్ట్ ను సీపీఎం ఖండించిందని, అసలు వాస్తవం త్వరలో బయటపడుతుందని అన్నారు. ప్రధాని మోదీ మణిపూర్ కు మాత్రం వెళ్లలేదు.. కానీ, ఇండియా %--% ఆస్ట్రేలియా మ్యాచ్ చూసేందుకు మాత్రం వెళ్లారని సీతారాం ఏచూరి విమర్శించారు. రూ.16లక్షల కోట్ల రుణాలు మోదీ ప్రభుత్వం మాఫీ చేసింది. ఈ సమస్య కార్పొరేట్ ఫండింగ్ వల్ల ఉత్పన్నమవుతుందని అన్నారు. స్మార్ట్ మీటర్స్ ను వ్యతిరేకిస్తున్నామని సీతారాం ఏచూరి చెప్పారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ అజెండా ఒక్కటే

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. ఎన్నో ఆంక్షలతో తెలంగాణ ఆవిర్భవించిందని పేర్కొన్న యోగి.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్?తో కలిసి బీఆర్ఎస్ మోసం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో ముస్లింలకు.. అడ్డగోలుగా రిజర్వేషన్లు కల్పించి దిగుజారుడు రాజకీయాలు చేస్తున్నారని యోగి నిట్టూర్చారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ముస్లిం రిజర్వేషన్?లు రద్దు చేస్తామన్నారు. ఏ ప్రాతిపదిక మీద రాష్ట్రం ఏర్పాటు జరిగిందో.. ఆ ఫలాలను బీఆర్ఎస్ పార్టీ నెరవేర్చలేదని యోగి విమర్శించారు. అదేవిధంగా ఎంఐఎంకు భయపడే కేసీఆర్ తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించలేదని దుయ్యబట్టారు. బీజేపీ ప్రభుత్వం రాగానే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

## కేసీఆర్ పాలనలో ప్రజలకు మిగిలింది కష్టాలు, కన్నీళ్లే

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరించి ప్రజా ప్రభుత్వానికి చిరునామాగా నిలిచారు. క్యాంప్ ఆఫీస్‌లోనే ప్రజా దర్బార్ పెట్టి ప్రతి సమస్యను వింటే..నేడు కేసీఆర్ చేస్తున్నది నియంత పాలన. ఓట్లేసిన పాపానికి జనాలకు కష్టాలు..దొరకు ఫామ్ హౌజ్ వైభోగాలు.అధికార మత్తులో మీకు ప్రజా సమస్యలు కనిపిస్తలే.. ఇండ్లు లేక పేదలు రోడ్డెక్కి ధర్నాలు చేస్తే మీకు కళ్లు కనపడతలే. ధరణి సమస్యలపై రైతుల గోడు వినిపించదు.. ఉద్యోగాలు కావాలని మొత్తుకుంటున్న నిరుద్యోగుల ఆకలి కేకలు మీ చెవిన పట్టవు.. సర్కారు బడిలో సౌలతులు లేక పేద బిడ్డలు పడుతున్న బాధలు మీకు కానరావు.. రాష్ట్రంలో ప్రతి వర్గాన్ని సమస్యల సుడిగుండంలో ముంచారు. మీ పాలనలో ప్రజలకు మిగిలింది కష్టాలు, కన్నీళ్లే.. ముమ్మాటికి మీరు తెలంగాణ ద్రోహులే' అని వైఎస్ షర్మిల పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన శాఖాపూర్ సర్పంచ్

- మేకల రవికుమార్ యాదవ్

**టీ మీడియా, నవంబర్ 25, వనపర్తి బ్యూరో :**



హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో శాఖాపూర్ సర్పంచు మేకల రవికుమార్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేకల రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ లో అధికార పార్టీ సర్పంచ్ గా వున్న అనేక అవమానాలకు గురి చేసి నన్ను మానసికంగా వేధించారని అందుకే ఆత్మ గౌరవం లేని బిఆర్ఎస్ పార్టీ లో ఉండలేక తెలంగాణ రాష్ట్రన్ని ఇచ్చిన సోనియా గాంధీ, నాయకత్వంలో పని చేయాలని నిర్ణయం తీసుకుని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరానని అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తలకంటి శ్రీనివాస్ రెడ్డి,గువ్వల చెన్నయ్య, మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పీజీ సీట్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**టీ మీడియా, నవంబర్ 25, లక్షెట్టిపేట :**

లక్షెట్టిపేట ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలో మిగిలిలిపోయిన పీజీ సీట్ల కోసం ఆసక్తి కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తునట్లు ప్రిన్సిపాల్ డా. జైకిషన్ ఓజా ఒక ప్రకటనలో తెలిపారు.కళాశాలలో గల ఎం.ఎస్సి మాతమేటిక్స్, కంప్యూటర్స్ ఎం.కామ్ కోర్సులలో సీట్లు ఖాళీగా ఉన్నాయని ఇందుకోసం ఉస్మానియా యునివర్సిటీ వారు నిర్వహించిన కామన్ ఎంట్రన్స్ టెస్ట్ సిపిజిఇటి (సీపీ గెట్)పరీక్ష రాసి ఉత్తీర్ణులు అయిన వారు లేదా డిగ్రీలో కనీస 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించినవారు కళాశాలలో వెంటనే దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపారు.ఇతర సహాయ వివరాలకు కొరకు 89782 50444 నంబర్ ని సంప్రదించవలసిందిగా ప్రకటనలో కొరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి

**టీ మీడియా, నవంబర్ 25, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా పట్టణలో శనివారం రాయిగడ్డలో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, బోయ మురళి,మండ్ల దేవన్న నాయుడు, వంశ మౌని మోహన్ రాయిగడ్డలో గడపగడప ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలనలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎంతమందికి వచ్చాయని ఎంతమంది యువతకు ఉద్యోగాలు వచ్చాయని తెలుసుకోవాలని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తామని ఆరు గ్యారెంటీ స్కీంలు అమలు అవుతాయని తెలిపారు. వనపర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మెగారెడ్డి గెలుపు కోసం చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసింహ నాయుడు, తోకల కళ్యాణ్, మోహన్ రాజ్, గణేష్,జక్కుల మహేష్ , తైలం సాయి, చాపల శీను , తైలం సందీప్, గణేష్ మహిళలు జ్యోతి, మహేశ్వరి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం

- జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు వారణాసి కల్పన

**టీ మీడియా, నవంబర్ 25, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు వారణాసి కల్పన పెబ్బేరు మండల అధ్యక్షుడు భగవంతు ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించడం జరిగింది.బునియాద్దిపురం , సుగురు పాతపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారాలలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి అనుజ్ఞ రెడ్డిని గెలిపించాలని బిజెపి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్తుందని డబల్ ఇంజన్ సర్కార్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు గ్రామాలలో బిజెపి పై మంచి స్పందన ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుజ్ఞా రెడ్డి మాతృమూర్తి అరుణ , సతీమణి స్వాతి , ఉపాధ్యక్షురాలు సుమిత్ర ,మహిళా మోర్చా కార్యదర్శి సూగురు లక్ష్మి , బూత్ అధ్యక్షులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే ప్రయత్నం చేయడమే నా లక్ష్యం

- స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి గంగవరం రామకృష్ణారెడ్డి

**టీ మీడియా, నవంబర్ , వనపర్తి బ్యూరో :**



వనపర్తి ఒడిలో ఒరిగే వరకు ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు. నాకు మొదటి ఓటు హక్కు వచ్చినప్పటినుండి దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయాలను గమనిస్తున్నాను. రాజకీయ నాయకుల్లో పెద్ద మార్పులేమి రాలేదు. కానీ ప్రజల్లో చాలా మార్పులు గమనిస్తున్నాను. ముఖ్యంగా విద్యావేత్తలు భిన్నమైన తీర్పులిస్తున్నారు. క్రూరత్వము, అసహనం, స్వార్థపూరితమైన ఆలోచనలతో కూడుకొని ఉండడంతో ప్రజాస్వామ్యం అనేది పక్కదారి పట్టింది. అభివృద్ధి పేరుతో ఆరాచకాలు మొదలైనాయి. అభివృద్ధి అంటే ఏంటి? రోడ్లు వేసుకోవడం, పెద్ద బంగ్లాలు కట్టుకోవడం, కులానికో, మతానికో ఒక పాఠశాల పెట్టడమా. ఫ్యాక్టరీలు పెట్టడమా. ఇవి మాత్రమే కావు. నా దృష్టిలో కూడు, గూడు, గుడ్డకు ఇబ్బందుల్లేకుండా ప్రజల్లో మిగులు సంపద ఉండాలి. అప్పులతో కూడినది అభివృద్ధి కాదు. ప్రకృతి ధర్మాన్ని కాపాడడం మనం పొందుపరుచుకున్న నియమ నిబంధనలను తూచా తప్పకుండా అమలు పరచుకోవడం, కులమతాల మధ్య స్నేహభావాలు ఏర్పాటు చేయడం, అభివృద్ధి పేరుతో కాలుష్య నిర్మూలనను మర్చిపోయారు. చదువుతో జ్ఞానం వస్తుందనే విషయాన్ని మర్చిపోయారు. మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్న విషయాన్ని మర్చిపోయారు. పదో పూర్వకాలంలో ఏర్పాటు చేసిన మూలన విన్యాసాలను, పార్టీలు ఏర్పాటు చేసుకున్న సిద్ధాంతాలను, అమాయక ప్రజలపై రుద్దీ సమాజాన్ని చిన్నాభిన్నం చేసి, మన వారసులు ఈ భూమి మీద బతకడానికి చోటు లేకుండా చేసినారు. సమాజం నాశనమైపోవడానికి ఎంతో దూరంలో లేదు. దేశ రాజధాని ఢిల్లీలో ఆక్సిజన్ దొరకక పాఠశాలలు మూసుకొని ఇంట్లో కూర్చుంటున్నారు. ఈ సమాజానికి బుద్ధి చెప్పాలనే పేరుతో ప్రకృతి మొన్న కరోనా కాలాన్ని కడిగేసిన గాని దానికి ఏదో మందు కనిపెట్టామని ఉత్సాహంలో మళ్లీ మానవాళి వికృత చేష్టలు మొదలు పెట్టింది. సమాజ హితాన్ని మరిచి ప్రజాస్వామ్యం అనే ముసుగులో మన రాజులను తలపించిన రాజ్యాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఎనిమిదో తరగతిలో చరిత్రను మొదలుపెడితే పదవ తరగతి వరకు మనం ఎంతో మంది రాజుల చరిత్రను చదివి ఉంటాం. కానీ నేడు మనం లాగులు వేసుకుంటున్నప్పటి నుంచి ఈ రోజు వరకు ఒకరిద్దరు రాజులను చూస్తున్నాం. కాబట్టి నేను ఎక్కువ చెప్పదలుచుకోలేదు నాలాంటి వాళ్ళు ఎంతో మంది ప్రయత్నం చేసి ఉంటారు. ఇవన్నీ గమనించిన నేను ప్రజల్లో రాజకీయ చైతన్యం తేవడం కోసం ఎన్నికల్లో గెలిచిన, ఓడిన భారతమాత ఒడిలో ఒరిగే వరకు ప్రయత్నం చేస్తానని అంటే మెరుగైన నిస్వార్థపరులైన నాయకులను తయారు చేస్తానని ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గ ప్రజలందరికీ తెలియజేస్తూ మీ యొక్క ఆశీస్సులు కోరుతూ మొట్టమొదటి సారిగా ప్రత్యక్ష రాజకీయాల్లో ఉండాలను కుంటున్నాను. కావున అందరు నన్ను ఆశీర్వదించగలరని. గంగవరం రామకృష్ణా రెడ్డి అన్నారు.

**ప్రభుత్వ పథకాలతో పాటు అదనంగా నియోజకవర్గానికి ఇస్తున్న హామీలు :**

వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి పాఠశాలలో చదివే ఆడపిల్లలకు ఆర్కే అమ్మ ఒడి సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాను. దీని వనపర్తి నియోజకవర్గ పరిధిలో కార్పొరేట్ ఆసుపత్రిలో సైతం ప్రతి రోగికి ఓపి ఉచిత సౌకర్యం ఉండేలా ప్రయత్నం. నేను గెలిచిన వంద రోజుల్లో వనపర్తి నియోజకవర్గంలో మంతె సత్యనారాయణ ఆశ్రమం తరహాలో ఒక పెద్ద నాచురోపతి హాస్పిటల్ నిర్మాణం చేయడం జరుగుతోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో దుర్వినియోగం జరుగకుండా అర్హులందరికి అందించడమే లక్ష్యం. కల్తీ మద్యాన్ని, గుట్కా గంజాయి, నకిలీ మందులు వంటి వాటిని నియోజకవర్గ బార్డర్ దాటన్వికుండా ప్రత్యేకంగా నిఘా సంస్థలను ఏర్పాటు చేస్తాను. ముఖ్యంగా ఇలాంటివి విద్యార్థులపై ప్రభావం లేకుండా చూస్తాను. వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఒక ఎంప్లాయిమెంట్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలూ వచ్చేవిధంగా ప్రయత్నిస్తాను. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక న్యాయవాదిని, న్యాయ సలహాల కోసం నియమిస్తాను. సంపద సృష్టించి సంక్షేమాలను అమలు పరుస్తాను. ప్రభుత్వ ఆస్తులను ప్రతి ఒక్కరు కాపాడే విధంగా నిబంధనలను ఏర్పాటు చేస్తాను. నిత్యఅవసరాల విషయంలో పట్టణాల్లో, పల్లెల్లో ప్రజా ఆరోగ్యాన్ని నాశనం చేసే ఆహార పదార్థాలపై తనిఖీ వ్యవస్థను పటిష్ట పరుస్తాను. వనపర్తిని విద్యాపర్తి, స్వచ్ఛ వనపర్తి, స్వేచ్ఛ వనపర్తిగా ఉండేలా కృషి చేస్తాము. 2040 వరకు రాష్ట్ర స్థాయిలో, దేశ స్థాయిలో నిస్వార్థం కలిగిన గొప్ప నాయకులను తయారు చేయడం నా లక్ష్యం. ప్రతి గ్రామానికి సాగు నీరు, తాగు నీరు అందిస్తాను. ప్రతి ఏటా వనపర్తి నియోజకవర్గంలో ఉత్తమ వైద్యులకు డా. బాలకృష్ణయ్య అవార్డులు, ఉపాధ్యాయులకు ప్రొ? జయశంకర్ సార్ అవార్డులు. పాత్రికేయులకు సురవరం ప్రతాప్ రెడ్డి అవార్డులు. న్యాయవాదులకు, కవులకు, కళాకారులకు, సంఘసంస్కర్తలకు సర్వీస్ మోటో కలిగిన ప్రతి ఒక్కరిని గుర్తించి గౌరవ పురస్కారాలు అందిస్తాను అన్నారు.

# బిజెపికి ఓటేస్తే ప్రభుత్వ ఉద్యోగాలు

- కాంగ్రెస్,బీఆర్ఎస్ కు ఓటేస్తే నిరుద్యోగ భృతి
- బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి భూజల అనుజ్ఞ రెడ్డి

**టీ మీడియా, నవంబర్ 25, వనపర్తి బ్యూరో :**



వనపర్తి అసెంబ్లీ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి భూజల అనుజ్ఞ రెడ్డి వనపర్తి మండలంలోని చిమన గుంటపల్లి,అంకూర్, వెంకటాపూర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో జరిగిన సభలలో ఎమ్మెల్యే అభ్యర్థి భూజల అనుజ్ఞారెడ్డి మాట్లాడుతూ పదేళ్లుగా అధికారంలో ఉన్న కేసీఆర్ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించడంలో ఘోరంగా విఫలం చెందాడని, రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలలో తమ పిల్లలు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాదించుకొని ఉన్నత స్థితిలో చూడాలని అనేక వ్యయప్రయాసల కోర్చి అప్పులు చేసి డిగ్రీలు, పీ జీ లు చదివిపిస్తే ప్రభుత్వాలు నోటిఫికేషన్ వేయకుండా కాలయాపన చేస్తూ ఉంటే నిరుద్యోగ యువత ఆత్మహత్యకు పాలవుతున్నారని కానీ పార్టీలు మాత్రం ఒకడు 3000/-, ఒకడు 4000/- నిరుద్యోగ భృతి ఇస్తామని అవహేళన చేస్తున్నారని భారతీయ జనతా పార్టీకి ప్రజలంతా మద్దతుగా ఉంటే రాబోయే బీసీ ముఖ్యమంత్రి సారథ్యంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా వివిధ గ్రూపుల పరీక్షలు ప్రతి ఆరు నెలలకు ఒకసారి నోటిఫికేషన్ వేసి జాబ్ క్యాలెండర్ ద్వారా భర్తీ చేస్తామని కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే నిరుద్యోగ భృతి ఇస్తారని బిజెపికి మద్దతుగా ఉంటే ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. వనపర్తి జిల్లాలో ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో 70% కేంద్ర నిధులతో ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలు ఏర్పాటయ్యాయని బిజెపి గెలిస్తే కేంద్రీయ విద్యాలయం, నవోదయ పాఠశాల సైనిక స్కూళ్లను తీసుకువచ్చి వనపర్తి జిల్లా విద్యార్థి, విద్యార్థులను అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యుత్తమ విద్య సదుపాయం పొందే అవకాశం కల్పిస్తామని విజ్ఞులైన ప్రజలు ఓటు వేసే ముందు ఆలోచించి బిజెపి పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఏ సీతారాములు, జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్ , పట్టణ అధ్యక్షులు బచ్చురాము , మండల నాయకులు వాకిటి సుదర్శన్, పెద్దబూది రాజేందర్, వివేక్ రెడ్డి బీసీ రెడ్డి, జైపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కావలి కరుణాకర్, మేడమోని కుమార్, నరేందర్, శివ, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బర్రెలక్కకు మా సంపూర్ణ మద్దతు

- ప్రైవేట్ లెక్చరర్ సిరివాటి గోవర్ధన్

**టీ మీడియా, నవంబర్ 25, పెబ్బేరు:**



పెబ్బేరు మండల కేంద్రంలో ఓ ప్రైవేటుకళాశాల లెక్చరర్ సిరివాటి గోవర్ధన్ కొల్లాపూర్ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న బర్రెలక్కకు తన సంపూర్ణ మద్దతు తెలిపారు. తెలంగాణ ఏర్పాటై 9 సంవత్సరాలు కావస్తున్నా సంపూర్ణంగా ఉద్యోగాలు ఇవ్వడంలో తెలంగాణ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఎంతోమంది చదువుకున్న నిరుద్యోగులు తెలంగాణ ప్రభుత్వం వస్తే మాకు ఉద్యోగాలు వస్తాయని కొండంత ఆశతో ఎదురు చూస్తూ. తెలంగాణ వస్తే తమ జీవితాలు బాగుపడతాయని కోటి ఆశలతో ఎదురుచూస్తున్న తెలంగాణలో నిరుద్యోగులకు ఎట్టకేలకు మొండి చెయ్యే మిగిలింది. బంగారు తెలంగాణ అంటూ సంకలు బాదుకున్న కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టారు. నీళ్లు, నిధులు, నియామకాలు పేరిట తెలంగాణ ప్రభుత్వ ఏర్పాటు చేసుకొని నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన మాట తప్పినందుకు కెసిఆర్ కు ఈ ఎన్నికలలో సరైన గుణపాఠం చెప్పాలని నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు. కొల్లాపూర్ నియోజక వర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి బర్రెలక్క అలియాస్ శిరీష ఇందుకు చక్కటి ఉదాహరణ అని అన్నారు. నిరుద్యోగుల కడుపు మండితే జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో నిరుద్యోగులు చైతన్యవంతం కావాలని పిలుపునిచ్చారు. భయపడుతూ చేతులు ముడుచుకు కూర్చున్నంతకాలం డబ్బున్న బడా నాయకులంతా బెదిరింపులు చేస్తూనే ఉంటారని, అలాంటి బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బర్రెలక్క అలియా శిరీష కు సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆమెకు ఇకనుండి యా ప్రపంచమే అండగా ఉంటుందన్నారు.

## తాతా.. నీ ఓటెవరికి.. పెబ్బేరు సంతలో హెూరెత్తిన ప్రచారం

**టీ మీడియా, నవంబర్ 25, పెబ్బేరు:**



పెబ్బేరు పట్టణ కేంద్రంలోని 8 వ వార్డులో కేసీఆర్ మేనిఫెస్టో ప్రచారం హెూరెత్తించారు. ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ బి.ఎల్లారెడ్డి, పట్టణ కో ఆప్షన్ సభ్యులు ఎండి ముస్తాక్ నేతృత్వంలో పెబ్బేరు పట్టణ కేంద్రంలోని సంత మార్కెట్, వ్యాపార దుకాణ సముదాయాలలో ఫ్లేకార్డులతో కేసీఆర్ మెనిఫెస్టో ప్రచారాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుండి గడచిన తొమ్మిది సంవత్సరాలలో వనపర్తి జిల్లాకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పెబ్బేరు లో శనివారం సంత దినం కావడంతో సంత మార్కెట్లోని దుకాణ సముదాయాలకు వెళ్లి వనపర్తి ఎమ్మెల్యే సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులపై ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేయాలని, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని వనపర్తి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ప్రజలను కోరారు. కారు గుర్తుపై ఓటు వేస్తే జిల్లాలోని మండలాలు, గ్రామాలు మరింత అభివృద్ధి అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ బి. ఎల్లారెడ్డి, పట్టణ కో ఆప్షన్ సభ్యులు ఎండి ముస్తాక్, బీఆర్ఎస్ నాయకులు ఎండి ఖాజా, వై గోపి వై.శేఖర్, చింతలయ్య, మహేష్, సత్యనారాయణ, దేవేందర్, ఖదీర్, సిద్దు, ఓంకార్, మురళి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంకాగాంధీకి ఆ చరిత్ర తెలియకపోవడం దురదృష్టకరం

- మంత్రి కేటీఆర్

**టీ మీడియా, నవంబర్ 25, హైదరాబాద్:**



మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు కాంగ్రెస్ పార్టీ చాలా అన్యాయం చేసిందని, ఆయనను తీవ్రంగా అవమానించిందని, ఈ చరిత్ర గురించి కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీకి ఏ మాత్రం అవగాహన లేకపోవడం నిజంగా దురదృష్ట కరమని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఆయన మనందరం అభిమానించే వ్యక్తి అని, భూమి పుత్రుడని, తన జీవితం అంతా కాంగ్రెస్ పార్టీ కోసం సేవ చేసిన అలాంటి మానవతామూర్తిని కాంగ్రెస్ పార్టీ దారుణంగా అవమానించిందని మంత్రి చెప్పారు. 1996లో సిట్టింగ్ ప్రధానిగా ఉన్న పీవీ నర్సింహారావుకు ఎంపీ టికెట్ నిరాకరించి.. కాంగ్రెస్ పార్టీ ఘోరంగా అవమానించిందని మంత్రి తెలిపారు. పీవీ మరణించినప్పుడు కనీసం 24 అక్బర్ రోడ్డులోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలోకి కూడా ఆయన భౌతిక కాయాన్ని అనుమతించకుండా అవమానించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ఈ చరిత్ర గురించి ప్రియాంకాగాంధీకి అవగాహన లేకపోవడం దారుణమని అన్నారు. పీవీ కుటుంబానికి రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## కెసిఆర్ హైదరాబాద్ ను ఇస్తాంబుల్ గా చేస్తానని వరదలకు నిలయంగా మార్చారు

- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే

**టీ మీడియా, నవంబర్ 25, హైదరాబాద్ :**



హైదరాబాద్‌ను ఇస్తాంబుల్‌గా మారుస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్ ఇక్కడి ప్రజల కలలు, ఆకాంక్షలను తుడిచిపెట్టేశారని, భాగ్యనగరాన్ని వరదలకు నిలయంగా మార్చారని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే విమర్శించారు. సికింద్రాబాద్ సనత్ నగర్, ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో నెహ్రూ కాలంలోనే అనేక పరిశ్రమలు వచ్చాయని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. బీహెచ్ఈఎల్ వంటి అనేక పరిశ్రమలు కాంగ్రెస్ హయాంలో వచ్చాయని తెలిపారు. హస్తం పార్టీ పెట్టిన పరిశ్రమలను మోదీ సర్కారు అమ్ముకుంటోందని ఆరోపించారు. ప్రభుత్వ రంగంలో కాంగ్రెస్ గతంలో ఎన్నో ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. బీఆర్?ఎస్? సర్కారు 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంచిందని విమర్శించారు. కేసీఆర్, మోడీ.. పేదలను మరింత పేదలుగా చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్, మోదీ.. ధనవంతులకే కొమ్ము కాస్తున్నారని ఖర్గే ఆరోపించారు. కేసీఆర్ అవినీతి తెలంగాణ నుంచి ఢిల్లీకి పాకిందన్నారు. ఆప్ సర్కారుతో కేసీఆర్ కుమ్మక్కయ్యారని.. కేసీఆర్ ఆప్‌తో మద్యం స్కామ్‌లో పాలు పంచుకున్నారని చెప్పారు. కుమార్తె కోసం కేసీఆర్ మోడీతో చేతులు కలిపారని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మోదీ, కేసీఆర్.. ఇద్దరూ అబద్ధాలే చెబుతున్నారని దుయ్యబట్టారు. ఆ ఇద్దరూ ఒక్కటే అని.. వేరు వేరు కాదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ తిరిగి ఇక్కడ అధికారంలోకి వస్తే ల్పోయిన హైదరాబాద్ వైభవాన్ని తీసుకువస్తామని హామీ ఇచ్చారు.



## ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

**టీ మీడియా, నవంబర్ 25, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా పరిధిలోని పెబ్బేరు శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో శనివారం రోజు టిఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూరి సురేష్ శెట్టి మాట్లాడుతూ ఓటర్లను అభ్యర్థిస్తూ మంత్రి నిరంజన్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 10 సంవత్సరాల కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి నిరంజన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధిని ఆకాంక్షిస్తూ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆర్యవైశ్యులతో పాటు వర్తక సంఘం నాయకులను భాగస్వామ్యాలను చేశారు. కార్యక్రమాల పట్ల మరొక సారి అవకాశం కల్పించి వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో తీసుకెళ్దాం అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంబు జయప్రకాష్, ఆకారపు శేఖర్, శ్రీనివాస్, ప్రవీణ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బలపర్చిన అనుజ్ఞ రెడ్డికి ఓటు వేయాలి

**టీ మీడియా, నవంబర్ 25, వనపర్తి బ్యూరో :**



బీజేపీ పార్టీ బలపర్చిన అనుగ్న రెడ్డి కి ఓటు వేయాలని మంద కృష్ణన్న ఆదేశాల మేరకు శనివారం గోపాల్ పేట మండల్ వనపర్తి జిల్లా గోపాల్ పేటలో ప్రచారం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ, గట్టుస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కమలాకర్, ఎమ్మెస్ఎఫ్ అధ్యక్షులు పరుశరామ్, ఎమ్మెస్ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కళ్యాణ్, దేవరాజు, రామ్ బాబు, శివ, ఆంజనేయులు, రాజు, రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీవీ నరసింహారావు ఇప్పుడే గుర్తొచ్చారా..?

- కాంగ్రెస్‌పై ఎమ్మెల్యే వాణిదేవి ఫైర్

**టీ మీడియా, నవంబర్ 25, హైదరాబాద్ :**



కాంగ్రెస్ పార్టీకి ఇన్నేండ్లు గుర్తుకు రాని పీవీ నరింహారావు ఇప్పుడే గుర్తొచ్చారా..? అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వాణిదేవీ ఫైర్ అయ్యారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్ నాయకులకు పీవీ గుర్తుకు వస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు.పీవీ నర్సింహారావు ఒక శక్తి. మైనార్టీలో ఉన్న కేంద్ర ప్రభుత్వాన్ని ఆదుకొని, ఒక సంస్కరణ దిశగా భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లిన ఘనత పీవీ నర్సింహారావుది అని కొనియాడారు. చివరి శ్వాస వరకు కూడా పీవీ నర్సింహారావు కాంగ్రెస్ పార్టీ కోసం పని చేశారు. మరణానంతరం ఆయనపై ప్రపంచ దేశాలు సానుభూతి చూపించారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఆయనను పట్టించుకోలేదన్నారు. కళ్ళుండి చూడలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉంది. ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం పీవీ నరసింహారావుకు న్యాయం చేశారు. కేసీఆర్ ఉద్యమం వల్లనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. కేసీఆర్ సుస్థిర పాలన, అభివృద్ధి చేస్తున్నారు. ఇలాంటి సమయాల్లో ఎవరెవరో వస్తుంటారు. వారి మాటలు నమ్మవద్దని ప్రజలను పీవీ కూతురు వాణిదేవీ కోరారు.

# కామారెడ్డి జిల్లాకు గోదావరి నీళ్లు తెచ్చి రైతుల కాళ్లు కడుగుతాం

- మంత్రి కెటిఆర్



**టీ మీడియా, నవంబర్ 25, కామారెడ్డి :**
అసైన్డ్ భూములు సాగు చేసే రైతులకు పూర్తి హక్కులు కల్పిస్తామని రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డి ప్రాంత అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్నట్లు చెప్పారు. ఆయనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ ఇక్కడికి రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. కొడంగల్ లో చెల్లని రేవంత్ రెడ్డి ఇక్కడికి వచ్చి పోటీ చేస్తే చెల్లుతుందా అని ప్రశ్నించారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ బిజెపి నాయకులకు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. 50 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ ఏమి అభివృద్ధి చేసిందని ప్రశ్నించారు. కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని గుర్తు చేశారు. అన్ని వర్గాల సంక్షేమానికి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. మూడవసారి అధికారంలోకి రాగానే మరిన్ని కొత్త పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కామారెడ్డి ప్రాంతానికి గోదావరి జలాలు అందించి ఈ ప్రాంత రైతుల కాళ్లు కడుగుతామని హామీ ఇచ్చారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ఇస్తూ ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. 18 సంవత్సరాలు నిండిన మహిళలకు సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతి 3000 రూపాయలు అందిస్తామన్నారు. భారతదేశంలోనే కామారెడ్డి నియోజకవర్గంలో ఆదర్శంగా నిలిచే విధంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్, జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు బీబీ పాటిల్, ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ తిరుమలరెడ్డి, పట్టణ సర్పంచ్ వేణు, మండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు నరసింహారెడ్డి, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే బుడ్డా పూజలు



**టీ మీడియా, నవంబర్ 25, మహానంది:**
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శనివారం శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. వీరికి శ్రీ సేవా సమితి కమిటీ, ఆలయ కమిటీ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే బుడ్డా శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు భార్గవ్ ఆచార్యులు శేష వస్త్రంతో సత్కరించి, వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త బన్నూరి రామ లింగారెడ్డి, మండల అధ్యక్షుడు ఉల్లి మధు,గాజులపల్లె మహేశ్వర్ రెడ్డి, శశికళ కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ




**టీ మీడియా, నవంబర్ 25, పెద్దపల్లి బ్యూరో :**
పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చాలా పాఠశాలలు ఉన్నాయి. వాట%శీ%తటినీ తలదన్నుతు ఎప్పుడూఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తు పిల్లలో నూతన ఉత్సాహం నింపుతున్నారు. క్రిసెంట్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో పెగడపల్లి, ఇప్పలపల్లి లో ఓటు హక్కు పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ర్యాలీగా వెళ్లి బస్టాండ్ సెంటర్లో ఓటు హక్కు పై పలు రకాల నినాదాలు చేస్తూ అక్కడ ఉన్న వారందికి ఓటు విలువ తెలిసేలా చెప్పారు. ఈ కార్యక్రమంలో క్రిసెంట్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ నసీర్ మాట్లాడుతూ.. భారతదేశ భవిష్యత్ ప్రజాస్వామ్య పరిరక్షణ నవసమాజ నిర్మాణానికి ఓటు ఒక్కటే అయుధమని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు కొంతమంది ఓటు విలువ తెలియక ఓటు వేయడానికి రావడం లేదని భారత రాజ్యాంగం ప్రతి ఒకరికి ఓటు వేసే అవకాశం కల్పించింది అని అందరూ ఓటు వేయాలని ఒకవేళ వేయకపోతే భవిష్యత్ ప్రజాస్వామ్యం ప్రమాదంలోకి వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో పెగడపల్లి, ఇప్పలపల్లి పాఠశాల ఉపధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థికి ఓటు వేయాలి



**టీ మీడియా, నవంబర్ 25, వనపర్తి బ్యూరో :**
అచ్చితపూర్ గ్రామం వనపర్తి మండలంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బీజేపీ అభ్యర్థి కి ఓటు వెయ్యాలి అని ప్రచారం చేసినారు. మందకృష్ణ ఆదేశాల మేరకూ వనపర్తి దండోరా నాయకులు గంధం గట్టయ్య,వెంకటస్వామి, బీచపల్లి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి : 12 మంది అరెస్ట్

- రు.8,23,900 నగదును, కారు,ద్విచక్ర వాహనం, పది సెల్ ఫోన్లు స్వాధీనం

**టీ మీడియా, నవంబర్ 25, మహానంది:**
మహానంది మండలం నంది పల్లె గ్రామ పరిధిలోని సూర్యనంది క్షేత్రం సమీపాన ఉన్న తెలుగు గంగ ఉప కాల్వ పరిసరాల్లో పేకాట ఆడుతున్న 12 మంది వ్యక్తులను నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు సిసిఎస్ సీఐ చంద్రబాబు ఆధ్వర్యంలో స్పెషల్ బ్రాంచ్ ఎస్సై జగదీశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ఐ హర్షవర్ధన్ రెడ్డి, సిసిఎస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పేకాటస్థావరంపై శనివారం దాడి చేశారు. ఈ దాడుల్లో రూ. 8,23, 900 రూపాయల నగదు, ఒక ద్విచక్ర వాహనం, ఒక కారు, 10 చరవాణిలు స్వాధీనం చేసుకున్నారు. వీరందరిని మహానంది పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు మహానంది ఎస్సై నాగేంద్రప్రసాద్ తెలిపారు. నంద్యాల జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వ్యక్తులుగా తెలిపారు.

## కాంగ్రెస్ అభ్యర్థి తుడి మెగా రెడ్డికి మద్దతుగా

- మెగా రెడ్డి సతీమణి తుడి శారదా రెడ్డి ప్రచారం



**టీ మీడియా, నవంబర్ 25, వనపర్తి బ్యూరో :**
వనపర్తి మున్సిపాలిటీ 12 వార్డు రాజనగరంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుడి మెగా రెడ్డి కి మద్దతుగా మెగా రెడ్డి సతీమణి తుడి శారదా రెడ్డి ప్రచార నిర్వహించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ స్కీముల గురించి వార్డు ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది.వార్డుకు సంబంధించిన మహిళలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడుగు రాము, మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి రాజు, మాజీ అధ్యక్షుడు కొత్తగొల్ల శ్రీనివాసులు, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ వడ్డే శీను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వంశీ, సింగిల్ విండో డైరెక్టర్ రొట్టెల అంజి, ఉపాధ్యక్షులు మల్లిపెద్ది భాస్కర్, ఉద్యమకారుడు గిర్ని రాములు, మొగులయ్య, మాజీ అధ్యక్షులు బోయ సత్తి, సీనియర్ నాయకులు నాగిరెడ్డి, ఉప్పరి రాములు, షేకుల మదన్, పెండం కురుమూర్తి, ఉప్పరి నారాయణ, గిర్ని వెంకటయ్య, పశువుల చంద్రయ్య, చింతకాయల మన్యం, వెంకటేష్ బోయ కురుమయ్య, దర్గా రమేష్, బోయ రాములు, మాల మన్యం, అంబటి గోపాల్, గొడుగు సత్యనారాయణ, అభిషేకు, రామ్ చరణ్ యాదవ్, సోషల్ మీడియా కరాటే రాధాకృష్ణ, కస్తూరి బుచ్చన్న, కమ్మరి విష్ణు, చవ్వ బండాలయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెళ్లి బృందంతో వెళ్తున్న బస్సులో మంటలు..

- డ్రైవర్ అలెర్ట్‌తో తప్పిన ముప్పు

**టీ మీడియా, నవంబర్ 25, చండీగఢ్:**
పెళ్లి బృందంతో వెళ్తున్న బస్సులో మంటలు చెలరేగాయి. గమనించిన డ్రైవర్ అప్రమత్తమయ్యాడు. వెంటనే బస్సు నిలిపివేశాడు. పెళ్లి బృందాన్ని అలెర్ట్ చేయడంతో వారు వెంటనే బస్సు నుంచి కిందకు దిగారు. అనంతరం ఆ బస్సు మంటల్లో కాలిపోయింది. పంజాబ్, హర్యానా మధ్య ఉన్న కర్నాల్ జాతీయ రహదారిపై ఈ సంఘటన జరిగింది. సుమారు 17 మందితో కూడిన పెళ్లి బృందం ఢిల్లీలో జరిగిన వివాహ వేడుకకు హాజరైంది. అనంతరం వారంతా బస్సులో తిరిగి కర్నాల్‌కు బయలుదేరారు. కాగా, శనివారం ఉదయం కర్నాల్ జాతీయ రహదారి వద్దకు చేరుకున్న ఆ బస్సులో పొగలు రావడాన్ని డ్రైవర్ గమనించాడు. వెంటనే బస్సు నిలిపివేసిన అతడు పెళ్లి బృందాన్ని అప్రమత్తం చేశాడు. దీంతో వారంతా బస్సు నుంచి కిందకు దిగారు. అనంతరం ఆ బస్సు మంటల్లో కాలిపోయింది. డ్రైవర్ అలెర్ట్‌తో పెళ్లి బృందానికి ప్రాణాపాయం తప్పింది. మరోవైపు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ ప్రజలు వేసే ఓటు దేశ భవిష్యత్ ను నిర్దేశించాలి

- కేంద్ర హెూం మంత్రి అమిత్ షా



**టీ మీడియా, నవంబర్ 24, హైదరాబాద్ :**
తెలంగాణలో యువత, మహిళలు, అన్ని వర్గాలు కెసిఆర్ ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారని, ఈసారి ఇక్కడి ప్రజలు బిజెపికే పట్టం కడతారని పేర్కొన్నారు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా. అలాగే తెలంగాణ ప్రజలు రాష్ట్ర, దేశ భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం తెలంగాణకు వచ్చిన ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ.. దళిత బంధు నిధులు బిఆర్ఎస్ కార్యకర్తల జేబులలోకి వెళితే, ప్రాజెక్ట్ ల సొమ్ము కెసిఆర్ ఖజనాలకు చేరిందంటూ విమర్శించారు. లిక్కర్, గ్రానైట్, మియాపూర్ భూములు, ఓఆర్ఆర్ ఇలా ఈ ప్రభుత్వంలో ఎన్నో కుంభకోణాలు జరిగాయని అన్నారు. పదేళ్ల పాలనలో అవినీతి తప్ప కేసీఆర్ ప్రభుత్వం చేసిందేమీ లేదని అమిత్ షా విమర్శించారు. 1,200 మంది బలిదానాలతో తెలంగాణ ఏర్పడితే రాష్ట్రాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. మిగులు ఆదాయం ఉన్న తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టేశారని అన్నారు. లక్ష రుణ మాఫీ చేయలేదని, నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, ఉద్యోగాలను భర్తీ చేయలేదని విమర్శించారు. ప్రతి జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తానన్న కేసీఆర్ ఆ హామీని నిలుపుకోలేదని అమిత్ షా విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఎన్నికల ముందు వేర్వేరు కండువాలతో వస్తారని ఎన్నికలయ్యాక కలిసిపోతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినా బీఆర్ఎస్, ఎంఐఎంలకు ఓటు వేసినట్టేనని చెప్పారు. కేసీఆర్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని మండిపడ్డారు. దీంతో కేసీఆర్ విశ్వసనీయత కోల్పోయారని అన్నారు. సినిమా, ఫార్మా, ఎడ్యుకేషన్ సిటీలని ఏర్పాటు చేస్తానని చేయలేదన్నారు. ఇక ఇది ఇలా ఉంటే తాము ఇచ్చిన హామీలు ఈ 9 ఏళ్లలో నెరవేర్చామన్నారు. 370 ఆర్టికల్ ఎత్తేసామని తెలిపారు.

అయోధ్యలో రామాలయం, ట్రైబల్ తలక్ , గ్రామీణ రోడ్లు, ప్రతి పేద వ్యక్తికి 5 కిలోల ఉచిత బియ్యం, ఇల్లు ఇలా ఎన్నో చేస్తామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని అమిత్ షా అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే అవినీతి ఉండదని చెప్పారు. ముస్లిం రిజర్వేషన్లను తీసేస్తామని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వానికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ ఎన్నికలు తెలంగాణకు అవసరమని చెప్పారు. తెలంగాణ ప్రజల ఓటు మన దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు.

# బీజేపీకి వేసే ప్రతి ఓటు బీఆర్ఎస్కే లాభం : రేవంత్‌రెడ్డి



**టీ మీడియా, నవంబర్ 25 కల్వకుర్తి:**
బీజేపీకి వేసే ప్రతి ఓటు బీఆర్ఎస్కే లాభం చేస్తుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఓట్ల చీలికతో కు ప్రయోజనం కల్పించడమే బీజేపీ ఉద్దేశమని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్వకుర్తిలో నిర్వహించిన 'కాంగ్రెస్ విజయభేరి' సభలో రేవంత్ మాట్లాడారు. "సీఎం కేసీఆర్ సొంతూరు చింతమడకలో గుడి, బడి కట్టింది కాంగ్రెస్ హయాంలోనే. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను కేసీఆర్ మోసం చేశారు. గతంలో ఆయన్ను ఎంపీగా పాలమూరు నుంచి గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని విస్మరించారు. హైదరాబాద్ %--% శ్రీశైలం హైవే వేసింది కాంగ్రెస్. సంగారెడ్డికి అధిక పరిశ్రమలను తెచ్చి ఉపాధి అవకాశాలను కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించింది. దళితులు ఆత్మగౌరవంతో బతకాలని అసైన్డ్ భూములకు పట్టాలు ఇచ్చాం. బీజేపీకు వేసే ప్రతి ఓటూ మురిగిపోయినట్లే. ఈ ఎన్నికల్లో ఓట్లు చీలడానికి వీల్లేదు. బీజేపీ, బీఆర్ఎస్ లో ఎవరి పట్ల కనికరం చూపినా నష్టం తప్పదు. ఎన్నికల వేళ రైతుబంధు వేస్తామని భారాస ఈసీ నుంచి అనుమతి తెచ్చుకుంది. భారాస-భాజపా కలిసే రైతుబంధు నగదును విడుదలకు అనుమతి తెచ్చుకున్నాయి. దళితబంధు, మైనార్టీబంధు, బీసీ బంధుకు ఈసీ నుంచి ఎందుకు అనుమతి తీసుకోలేదు? ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీలు, దళితులు, మైనార్టీలను మోసం చేశాయి" అని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

# తెలంగాణకు గుండెకాయ వంటిది పెబ్బేరు సంత..

- 32ఎకరాలలో 16ఎకరాలు ఏమైనట్టూ..
- మంత్రిని ప్రశ్నించిన మాజీ సర్పంచ్ సుశీల



**టీ మీడియా, నవంబర్ 25, పెబ్బేరు:**
పెబ్బేరు పట్టణ కేంద్రంలో శనివారం సుభాష్ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘారెడ్డి సతీమణి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా పెబ్బేరు మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..పెబ్బేరు సంత తెలంగాణకే గుండెకాయ వంటిదని 32 ఎకరాల సంతస్థలాన్ని 16 ఎకరాలకు రిజిస్టర్ చేసి ఇవ్వడమేంటని అన్నారు. పెబ్బేరు సంత స్థలం 32 ఎకరాలు ఉండగా 16 ఎకరాలకు రిజిస్టర్ చేసి ఇస్తే మిగతా 16 ఎకరాలు ఏమైనట్టుని మంత్రిని ప్రశ్నించారు. గతంలో సర్పంచ్ గా ఉన్నప్పుడు సంత స్థలం కోసమై ఉన్నతాధికారులను కలిశామని. సొంత స్థలం దగ్గరికి ఎవరైనా వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 32 ఎకరాల సంతస్థలాన్ని తెచ్చే వరకు నిరాహార దీక్ష చేస్తామని అన్నారు. సొంత స్థలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కంటికి రెప్పలా ప్రభుత్వ భూములను కాపాడుతూ వచ్చామని బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చేసరికి అవినీతికి ఎగబడ్డారని అన్నారు. ఇక ఈ అవినీతి కెసిఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడదామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కరోణ వంటి ప్రాణాంతక రోగాలు వస్తే చికిత్సలు చేయించుకోవడానికి పెబ్బేర్ లో హాస్పిటల్లో లేవని, కెసిఆర్ ప్రభుత్వానికి ఆసుపత్రుల కన్నా రోడ్డు వెడల్పే ముఖ్యమని రోడ్డు పక్కన ఉన్న ఇండ్లన్నీ కూలగొట్టించారని అన్నారు. ఇల్లు కోల్పోయి దీనావస్థలో ప్రజలు ఉంటే అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్నారని అన్నారు. జరిగింది అభివృద్ధి కాదని అరాచక పాలనా అని అన్నారు. కాంగ్రెస్ పెట్టిన పథకాలను చూసి ఓర్వలేక మహిళలకు సిలిండర్లు 400 కి అని అంటున్న కేసీఆర్ కు గత పది సంవత్సరాల నుంచి అధికారం వెలగబెట్టిన కేసీఆర్కు ఇది గుర్తుకు రాలేదా అని ఆమెసూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శివ సాయి గంధం రాజశేఖర్ ముఖ్య కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఈవీఎం వేర్ హౌస్ ను తనిఖీ

- జిల్లా ఎన్నికల అధికారి వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



**టీ మీడియా, నవంబర్ 25, వనపర్తి బ్యూరో :**
ఈవీఎం వేర్ హౌస్ ను శనివారం తనిఖీ చేసిన వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్. తనిఖీ లో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలో ని ఈవీఎం వేర్ హౌస్ ను రాజకీయ పార్టీ ప్రజాప్రతినిధుల సమీక్షలో తనిఖీ చేసిన వనపర్తి ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చిత్రంలో వనపర్తి రిటర్నింగ్ అధికారి తిరుపతి రావు. వనపర్తి జిల్లా కలెక్టర్ సిసి కిరణ్ కుమార్ రెడ్డి. వనపర్తి జిల్లా జాయింట్ కలెక్టర్ సీసీ రహీం. రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.ఎన్నికలు మైక్రో అబ్జర్వర్లు బాధ్యత యుతంగా విధులు నిర్వహించాలి వనపర్తి జిల్లా సాధారణ పరిశీలకులు సోమేష్ మిశ్రా. వనపర్తి జిల్లా ఐ డి ఓ సి కార్యాలయంలోని ప్రజావాణి మందిరంలో ఎన్నికల లో విధులు నిర్వహిస్తున్న మైక్రో అబ్జర్వర్ లకు మాస్టర్ ట్రైనర్ లచ్చే శిక్షణ కార్యక్రమం వనపర్తి జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు సోమేష్ మిశ్రా. వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ కలిసి శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ఎన్నికల విధి నిర్వహణ కోసం ఈసీఐ నిబంధనలకు అనుగుణంగా మైక్రో అబ్జర్వర్ లను నియామకం చేశామని అన్నారు. ఎన్నికల విధు లలో చేయవలసిన చేయకూడదని విధివిధానాలను మాస్టర్ టెండర్లు చే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పోల్ డే రోజు ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరగడానికి మైక్రో అబ్జర్వర్లు పాత్ర కీలకమైందని అన్నారు వనపర్తి లోని అన్ని పోలింగ్ కేంద్రాలలో పి ఓ. %రూజూశీ%. విధి నిర్వహణ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సరళిపై పర్యవేక్షణ ఉండాలని సూచించారు పోలింగ్ కేంద్రాలలో ఎక్కడైనా సమస్యలు లేవనెత్తి లేవనెత్తు తే వెంటనే పరిష్కారం మార్గాలు చేపట్టి ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు.

# ప్రజలకు సామాజిక న్యాయం చేయని ప్రభుత్వం..

- సామాజిక బస్సుయాత్ర చేయడం విడ్డూరం..
- టిడిపి ప్రభుత్వం తోనే సామాజిక న్యాయం
- మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



**టీ మీడియా, నవంబర్ 25, మహానంది:**
రాష్ట్రంలో సంక్షేమ పాలన, సామాజిక న్యాయం టిడిపి ప్రభుత్వం తోనే సాధ్యమని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో నాలుగవ రోజు బాబు షూరిటీ భవిష్యత్తు అనే కార్యక్రమం తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు గంగవరపు శశికళ కొండారెడ్డి, మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని పలు అంశాలను గ్రామంలోని ఇంటింటికి వెళ్లి చంద్రబాబు సూర్యుడి బాండ్లను పంపిణీ చేసి వివరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయమని బస్సు యాత్ర నిర్వహిస్తున్న ప్రస్తుత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఎటువంటి సామాజిక న్యాయం చేయకుండా వారి పబ్లిసిటీ కోసం ప్రజలను ఇబ్బంది పెడుతు బస్సు యాత్రలు చేయడం చాలా విడ్డూరమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సామాజిక న్యాయమని తెలిపి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీలకు కార్పొరేషన్ ద్వారా గాని ఇతర సంక్షేమ పథకాల వల్ల గాని ఎటువంటి లబ్ధి చేకూర్చక వారి బినామీయులైన మంత్రుల జోబులు నింపేందుకు సామాజిక న్యాయమని పేరు పెట్టి బస్సు యాత్ర నిర్వహించడం చాలా బాధాకరం అన్నారు. శ్రీశైలం నియోజకవర్గం లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఎటువంటి కార్పొరేషన్ ద్వారానైనా పథకాలు, ఫలాలు అందాయో తెలుపకుండా ప్రతిపక్ష పార్టీలను అసభ్య పదజాలంతో నిందిస్తూ, ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు లేవనెత్తి జరిపే సామాజిక బస్సు యాత్ర, ప్రజలకు అవసరమా అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరి రామలింగారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు ఉల్లి మధు, ఆర్ఎస్ గాజులపల్లి సర్పంచ్ అస్లాం భాష, పాములేటి, షేక్ మాబు,మధు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించాలని అభిషేకం



**టీ మీడియా, నవంబర్ 25, వనపర్తి బ్యూరో :**
చౌడేశ్వరిదేవి దేవాలయములో నందిమల్ల. శారద రాష్ట్ర బి.ఆర్. యస్ నాయకురాలుతో పాటు మహిళలు నిరంజన్ రెడ్డి బారీ మెజారిటీతో విజయం సాధించాలని అమ్మవారికి అభిషేకం, అర్చన చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం యొక్క అభివృద్ధి ఆగిపోకుండా కొనసాగే విధంగా నిరంజన్ రెడ్డిని ఆశీర్వదించి విజయం చేకూర్చాలని అమ్మవారిని వేడుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో బండారు. బాగ్యమ్మా,ఇందిరమ్మ,చిన్న. లక్ష్మి, లలితమ్మ, తిరుపతమ్మ, అలివెలమ్మ,శివామ్మ పాల్గొన్నారు.



# అవినీతికి పాల్పడే నాయకులను తరిమి కొట్టాలి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, నవంబర్ 25, వనపర్తి బ్యూరో :**
వనపర్తి నియోజకవర్గంలో నియంత పాలనకు చరమగీతం పాడే రోజులు మొదలయ్యాయని భయపడితే భయపడే రోజులకు చెల్లుబాటు అయిందని వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తుడుమేగా రెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం గోపాల్పేట, రేవల్లి ఉమ్మడి మండలంలోని ధర్మతాండ, పాటిగడ్డ తాండ, బుద్ధారం,లక్ష్మీ పల్లి తండా, జంప్లతాండ ఆముదాల కుంట తండా, జింకలబీడు తాండ పొల్కెపహాడు కర్ణమయ్యకుంట తండా, గోప్య తండా, లక్ష్మీదేవి పల్లి తాండ, కొత్త తండా, పాత తండా, తలుపునూరు తండా, తలుపునూరు, రేవల్లి, శానాయపల్లి కొత్త బండ రాయపాకుల, గౌరీ దేవి పల్లి, నాగపూర్ కొంకలపల్లి గ్రామాలలో పర్యటించి తన ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఆయనకు తండాలలోని గిరిజన మహిళలు డప్పు వాయిద్యాల మధ్యన సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పదేళ్ల కాలంలో రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు వారి స్వలాభం కోసం పాల్పడుతూ దేవాలయ భూములను కబ్జా చేస్తూ కనిపించిన గుట్టలన్నింటిని ఖాళీ చేస్తూ సొమ్ము కూడ గట్టుకుంటున్నారని విమర్శించారు.ఈ అరాచక పాలన ఇంకో వారం రోజులు కొనసాగుతుందని వారం రోజుల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు.
ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అమలు అవుతాయని మహిళలకు నెలకు 2500 ఆర్థిక సహాయం 4000 పెన్షన్, రైతు భరోసా ద్వారా రైతులకు పంట సహాయంగా 15000 రూపాయల ఆర్థిక సహాయం రైతు కూలీలకు నెలకు ?1000 చొప్పున సంవత్సరానికి 12,000 రూపాయలను అందించే అవకాశం. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన నిరుద్యోగ భృతి, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, 2 యూనిట్ల వరకు గృహపకరణానికి ఉపయోగించే విద్యుత్తు ఉచిత విద్యుత్.ఇందిర ఇండ్లు ఆరు లక్షల సహాయం లాంటి అనేక పథకాలు అమలు అవుతాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు పర్వతాలు పోలికే పహాడ్ మాజీ సర్పంచ్ సత్యశీల రెడ్డి, జయపాల్ రెడ్డి ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ పెద్దలు పార్టీ శ్రేణులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## పోలింగ్ బూత్ దగ్గర పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలి

**టీ మీడియా, నవంబర్ 25, వనపర్తి బ్యూరో :**
వనపర్తి నియోజకవర్గంలో పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలి.ఎన్నికల పరిశీలకులు రాజీవ్ మల్హోత్రా. శనివారం సాయంత్రం జిల్లా ఎస్పీ ఆఫీసు లోని కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల పరిశీలకులు జిల్లా పోలీస్ అధకారుల తో సమావేశం నిర్వహించినారు. ముందుగా పోలీస్ అబ్జర్వర్ శ్రీ రాజీవ్ మల్హోత్రా, ఐ.పి.ఎస్ (డి ఐ జీ) మాట్లాడుతూ.. పోలింగ్ శాతం పెరిగే విధంగా ఓటరు నిర్భయంగా వచ్చి తన ఓటు తనకు నచ్చిన వ్యక్తికీ ఓటు వేసుకునే విధంగా కృషి చేయాలని అదేవిధంగా ప్రతి ఒక్క పోలింగ్ బూత్ దగ్గర ప్రతిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, పోలింగ్ బూత్ కు 100 మీటర్ల అవతలని వాహనాలను ఆపే విధంగా పార్కింగ్ ఏర్పాటు చేయాలని, వికలాంగులను లైన్లో కాకుండా నేరుగా బూతులోకి వెళ్లే విధంగా చూడాలని చెప్పారు, నవంబర్ 28వ తారీకు ఐదు గంటల తరువాత ఎలాంటి పార్టీలకు చెందినవారు ప్రచారం చేయరాదు అని అలాగే తనిఖీలు కూడా ముమ్మరం చేయాలని, పోలీస్ సిబ్బందికి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలి, కేంద్ర ఎన్నికల నియంత్రణలో పోలీస్ యంత్రాగం క్రమశిక్షణతో పనిచేయాలని సుహృద్భావ వాతావరణంలో నిష్పక్షపాతంగా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ శ్రీమతి రక్షిత కె మూర్తి ని ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి మాట్లాడుతూ ఎన్నికల పరిశీలకుల పర్యవేక్షణలో ఎన్నికల నిబంధనలు అమలు చేస్తూ జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి ఐపిఎస్, జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు, వనపర్తి డిఎస్పి ఆనంద రెడ్డి , వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ మహేశ్వర్ , ఆత్మకూరు సిఐ శ్రీ రత్నం, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్, ఎలక్షన్ సెల్ ఎస్సై రామరాజు పాల్గొన్నారు.

## మంద జగన్నాథం ను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు




**టీ మీడియా, నవంబర్ 25, పెబ్బేరు:**
పెబ్బేరు పట్టణ కేంద్రంలోని బైపాస్ సమీపంలో మాజీ ఎంపీ మందా జగన్నాథంను పెబ్బేరు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలిశారు. కొల్లాపూర్ లో ప్రచారం కొరకై జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే అభ్యర్థి పిలుపుమేరకు మందా జగన్నాథం వెళుతూస్థానిక పెబ్బేరు లోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు శివసాయి, గంధం రాజశేఖర్ కోరిక మేరకు తన వాహనాన్ని ఆపి కలిశారు. ఈ సందర్భంగా మంద జగన్నాథం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బాగా బలపడుతోందని, డిసెంబర్ 9 కల్లా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ప్రతి కార్యకర్త తమ వార్డులలో గ్రామాలలో మండలాలలో కాంగ్రెస్ గెలుపుకై ఓటర్లను చైతన్య వంతం చేయాలని కార్యకర్తలకు మందా జగన్నాథం సూచించారు. అనంతరం ఎన్నికల ప్రచారం కొరకు కొల్లాపూర్ బయలుదేరి వెళ్లారు.